https://epaper.manasamajam.com Contact No. 9989788438, 9505285656

# మన సమాజం

తెలుగు డిజిటల్ దిన పత్రిక

Truth towards the Society

చైర్మన్ : పార్వతి సురేష్ కుమార్ ఎడిటర్ : పార్వతి రాజేష్ కుమార్

సంపుటి : 02 సంచిక : 80 ఆదివారం 26-07-2026 పేజీలు : 4

రిపోర్టర్స్ కావలెను

మన సమాజం

Truth towards the Society

మన సమాజం తెలుగు డిజిటల్ దినపత్రికలో

నిఖార్సైన జర్నలిస్టుగా నిలబడాలనుకుంటున్నారా?

అన్ని తరహా వార్తలు, కథనాలు ఎలాంటి ఆంక్షలు లేకుండా రాయాలని కోరుకుంటున్నారా?

తెలంగాణ వ్యాప్తంగా అన్ని జిల్లాలు, మండలాలల్లో పనిచేసేందుకు విలేఖరులు కావలెను...

మీ కలాలకు పదును పెట్టండి.

సంప్రదించవలసిన నెంబర్లు

9989788438, 9505485656.

## నల్లగొండ చెరువుగట్టులో భారీ అగ్నిప్రమాదం..

### 10కి పైగా దుకాణాల దగ్ధం



**నల్లగొండ, జూలై 26:** జిల్లా పరిధి చెరువుగట్టు ప్రాంతంలో ఆదివారం తెల్లవారుజామున భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. గుట్ట కింద ఉన్న గ్రామ పంచాయతీ కార్యాలయం సమీపంలో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ఈ క్రమంలో రెండు గ్యాస్ సిలిండర్లు పేలడంతో మంటలు మరింత తీవ్రరూపం దాల్చి.. 10కి పైగా దుకాణాలు దగ్ధమయ్యాయి. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తెచ్చే ప్రయత్నాలు చేపట్టారు. ప్రారంభంలో చిన్న స్థాయిలో కనిపించిన మంటలు కొద్ది నిమిషాల్లోనే సమీపంలోని దుకాణాలకు వ్యాపించాయి. ఈ క్రమంలో గ్యాస్ సిలిండర్లు పేలిపోవడంతో మంటలు మరింత ఉద్ధృతంగా మారాయి. సిలిండర్ల పేలుడు శబ్దాలతో స్థానికులు భయాందోళనకు గురై ఇళ్ల నుంచి బయటకు పరుగులు తీశారు. ఈ ప్రమాదంలో దుకాణాల్లో ఉన్న సరుకులు, ఫర్నిచర్, ఇతర సామగ్రి పూర్తిగా కాలిపోవడంతో వ్యాపారులకు భారీగా ఆస్తినష్టం జరిగినట్లు తెలుస్తోంది. అయితే ప్రమాద సమయంలో దుకాణాల్లో ఉన్నవారు వెంటనే బయటకు రావడంతో ప్రాణనష్టం తప్పింది. ప్రమాదానికి గల ఖచ్చితమైన కారణం ఇంకా తెలియరాలేదు. ఈ ఘటనపై పోలీసులు, అధికారులు విచారణ ప్రారంభించారు.

# గత పది రోజులుగా ఎంతో కలత చెందాను

### యువత దుష్ప్రచారాల వలలో పడొద్దు

### దేశ వ్యతిరేక శక్తులకు అవకాశం ఇవ్వొద్దనే రాజీనామా.. ఎక్స్‌లో ప్రధాన్

### ఎక్స్‌లో యువతకు ధర్మేంద్ర ప్రధాన్ బహిరంగ లేఖ




**న్యూఢిల్లీ, జూలై 25** కేంద్ర విద్యా శాఖ మంత్రి పదవికి ?రాజీనామా చేసిన ధర్మేంద్ర ప్రదాన్ శనివారం తన భావోద్వేగాలను దేశ యువతతో పంచుకున్నారు. ఈ మేరకు వారిని ఉద్దేశిస్తూ రాసిన లేఖను ట్విటర్ ద్వారా పంచుకున్నారు. గత 10 రోజులుగా జరుగుతున్న పరిణామాలను చూసి తన మనసు తీవ్రంగా కలత చెందిందని ధర్మేంద్ర ప్రదాన్ తెలిపారు. రాజీనామా తన వ్యక్తిగత ప్రతిష్ఠకు సంబంధించిన విషయం కాదని స్పష్టం చేశారు. దేశ యువతను అపోహలు, దుష్ప్రచారాల వలలో చిక్కుకోనివ్వనని, ఇదే తన సంకల్పమని ప్రకటించారు. జంతర్ మంతర్‌తో పాటు దేశవ్యాప్తంగా ఏర్పడిన పరిస్థితులను దేశ వ్యతిరేక శక్తులు తమ ప్రయోజనాలకు వినియోగించుకోకుండా చూడాలన్న ఉద్దేశంతో, దేశ ఐక్యత నిలకడగా ఉండాలనే ఆకాంక్షతో, దేశంలోని ఒక్క విద్యార్థి భవిష్యత్తు కూడా చట్టపరమైన చిక్కుల్లో పడకూడదనే లక్ష్యంతో,విద్యార్థులు తమ సమయాన్ని చదువుకే కేటాయించి, కెరీర్ నిర్మాణంపై దృష్టి పెట్టాలన్న ఆలోచనలతో మంత్రి పదవికి రాజీనామా చేశానని వివరించారు. దేశ ప్రజాస్వామ్య శక్తిపై ఎల్లప్పుడూ అచంచలమైన విశ్వాసం కలిగి ఉన్నానని తెలిపారు. దేశ యువత ఆశయాలు, కలలు, ఆకాంక్షల పట్ల తనకు అపార గౌరవం ఉందన్నారు. యువత కేవలం దేశ భవిష్యత్తు మాత్రమే కాదని, వికసిత భారత్ నిర్మాణానికి వారే ప్రధాన శిల్పులని చెప్పారు. యువశక్తే భారత్‌కు అసలైన బలమన్నారు. మే 3న జరిగిన నీట్ పరీక్షలో అక్రమాలు బయట పడ్డాయని, కేంద్రం వెంటనే రంగంలోకి దిగి దర్యాప్తును సీబీఐకి అప్పగించిందని చెప్పారు. నీట్ పరీక్షను రద్దు చేసి, తిరిగి పరీక్ష తేదీని ప్రకటించి, రాష్ట్ర ప్రభుత్వాలు, విద్యార్థులు, తల్లిదండ్రుల సహకారంతో జూన్ 21న నీట్‌ను నిర్వహించామని తెలిపారు. వచ్చే ఏడాది నుంచి నీట్ పరీక్షను సీబీటీ విధానంలో నిర్వహించాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. నీట్ లీకేజీ ఘటనకు మొదటి రోజు నుంచే బాధ్యత వహించానన్నారు. ఈ పరిస్థితి నుంచి ఎప్పుడూ వెనకడుగు వేయలేదని స్పష్టం చేశారు. జూలై 16న ప్రకటించిన నీట్ ఫలితాలు సంతృప్తికరంగా ఉన్నాయని, అనేక మంది ప్రతిభావంతులైన పేద విద్యార్థులు విజయం సాధించారని చెప్పారు. నాలుగు దశాబ్దాలుగా విద్యా సంస్కరణల కోసం అంకితభావంతో పని చేశానని ధర్మేంద్ర ప్రదాన్ తెలిపారు. ప్రధాని మోదీ తనపై ఉంచిన విశ్వాసం, నిరంతర సహకారానికి కృతజ్ఞతలు తెలియజేశారు. దేశానికి సేవ చేసేందుకు ఎప్పటికీ అంకితభావంతో సిద్ధంగా ఉంటానని ప్రకటించారు.

# మోదీ దిగిపోయే సమయం వచ్చింది

## విద్యార్థులు ధైర్యంగా నిలిచి పోరాడారు

### దాడులపై మోదీ క్షమాపణ చెప్పాల్సిందే!

### కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ



**న్యూఢిల్లీ, జూలై 25:** దేశంలో విద్యావ్యవస్థ పునర్నిర్మాణం దిశగా ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాతో అడుగు పడిందని కాంగ్రెస్ సహా ప్రతిపక్షాలు పేర్కొన్నాయి. ఇది కేవలం ఆరంభం మాత్రమేనని, మోదీ ప్రభుత్వాన్ని దింపేసే సమయం వచ్చిందని వ్యాఖ్యానించాయి. ప్రజల ముందు ప్రభుత్వం తల వంచాల్సిందేనని స్పష్టం చేశాయి. ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద విద్యార్థులపై జరిగిన దాడుల పట్ల ప్రధాని మోదీ క్షమాపణ చెప్పాల్సిందేనని డిమాండ్ చేశాయి.

**విద్యార్థుల పోరాటం గొప్పది..**

ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా కేవలం ప్రారంభం మాత్రమేనని, అయినా దేశ విద్యావ్యవస్థను పునర్నిర్మించుకునే దిశగా పెద్ద అడుగు అని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పేర్కొన్నారు. ప్రజాస్వామ్యం కోసం దేశ భవిష్యత్తు కోసం ధైర్యంగా నిలబడి పోరాడారని విద్యార్థులను అభినందించారు. అణచివేత, ఒత్తిళ్ల మధ్య కూడా వారు వెనక్కి తగ్గకుండా నిలబడటం గొప్ప విషయమన్నారు. విద్యార్థులపై దాడి చేసినవారిపై చర్యలు చేపట్టడం, విద్యార్థులకు ప్రధాని మోదీ క్షమాపణ చెప్పడమనే రెండు డిమాండ్లు పెండింగ్‌లోనే ఉన్నాయని చెప్పారు. విద్యార్థులపై హింసకు, పెల్లెట్ గన్స్ వంటి ప్రాణాంతక ఆయుధాల వినియోగానికి కేంద్ర హోంమంత్రి అమిత్‌షానే బాధ్యత వహించాలని స్పష్టం చేశారు. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా అనంతరం రాహుల్ మీడియాతో మాట్లాడారు. "విద్యార్థుల ఉద్యమం బీజేపీ–ఆర్ఎ?సఎ?సలకు గట్టి హెచ్చరిక. దేశాన్ని సొంత జాగీరులా పాలించాలనే ధోరణిని ప్రజలు సహించరు. అలా చేస్తే ఇప్పటి ఆందోళన కంటే పది రెట్లు పెద్ద స్థాయిలో ఉద్యమాలను ఎదుర్కోవాల్సి వస్తుంది. ఒకప్పుడు భారత విద్యా వ్యవస్థ ప్రపంచవ్యాప్తంగా ప్రశంసలు పొందింది. కానీ ఇప్పుడు దానిపై దాడి జరుగుతోంది. చెదపురుగులు చెక్కను లోపలి నుంచి తొలిచేసినట్టు ఆర్ఎ?సఎస్ మన దేశ విద్యావ్యవస్థను తొలిచేసింది.

మిగతా 2లో...

# నేడు జూరాలను తాకనున్న కృష్ణమ్మ..!

### ఆల్మట్టి, నారాయణపూర్ నుంచి కొనసాగుతున్న వరద



**హైదరాబాద్ జూలై 25** మహారాష్ట్రలోని పశ్చిమ కనుమల్లో వర్షాలతో ఎగువ కృష్ణా నదిలో వరద ప్రవాహం స్థిరంగా వస్తోంది. ఆల్మట్టి, నారాయణపూర్ ప్రాజెక్టుల గేట్లను ఇప్పటికే ఎత్తగా.. శనివారం ఉజ్జయిని గేట్లు కూడా తెరుచుకున్నాయి. ఈ పరిణామాలతో రాష్ట్రంలోని జూరాల ప్రాజెక్టుకు ఆదివారం వరద చేరే అవకాశముంది. ఆల్మట్టికి ఇన్‌ఫ్లో 84,888 క్యూసెక్కులు ఉండగా.. శనివారం మధ్యాహ్నం వరకు 67,500 క్యూసెక్కుల అవుట్‌ఫ్లోను కొనసాగించిన అధికారులు సాయంత్రానికి 35 వేల క్యూసెక్కులకు తగ్గించారు. ప్రాజెక్టు పూర్తి సామర్థ్యం 123.081 టీఎంసీలు కాగా ప్రస్తుతం 108.660 టీఎంసీలున్నాయి. దిగువన ఉన్న నారాయణపూర్ ప్రాజెక్టుకు 65 వేల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో చేరుతుండగా.. 8 గేట్ల ద్వారా 24,560 క్యూసెక్కులను విడుదల చేస్తున్నారు. ప్రాజెక్టు పూర్తి సామర్థ్యం 33.313 టీఎంసీలు కాగా ప్రస్తుతం 31.96 క్యూసెక్కులున్నాయి. ఇటు మహారాష్ట్రలోని బీమా నదిపై ఉన్న ఉజ్జయిని ప్రాజెక్టుకు 54,249 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వస్తుండటంతో.. గేట్లను ఎత్తి 900 క్యూసెక్కులను స్పిల్‌వే ద్వారా వదులుతున్నారు. దిగువనున్న జూరాల ప్రాజెక్టుకు ఆదివారం

మిగతా 2లో...

### మంత్రి రిజైన్ చేస్తే సరిపోదు..

### మళ్లీ జరగకుండా సంస్కరణలు తేవాలి: కవిత

హైదరాబాద్ జూలై 25 : నీట్ పేపర్ లీకేజీకి బాధ్యత వహిస్తూ కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయడంపై తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత స్పందించారు. కేవలం మంత్రి రిజైన్ చేస్తే సరిపోదని శనివారం కవిత ఎక్స్ లో పోస్ట్ చేశారు. పేపర్ లీకేజీలకు ఇది ఎంత మాత్రం పరిష్కారం కాదన్నారు. విద్యార్థులకు నిజంగా న్యాయం జరగాలంటే మొత్తం వ్యవస్థను ప్రక్షాళన చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఇలాంటి ఘటనలు మళ్లీ జరుగకుండా సంస్కరణలు తేవాలని ఆమె కోరారు.

### రేవంత్‌పై ఎన్నికల ప్రధానాధికారికి బీజేపీ ఫిర్యాదు



హైదరాబాద్, జూలై 25 : ఓటరు జాబితాలో పేరు లేకుంటే సంక్షేమ పథకాలు అందవంటూ సీఎం రేవంత్ ఓటర్లను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని బీజేపీ ఆరోపించింది. సీఎం హెచ్చరిక అభ్యంతరకరమని బీజేపీ ఎన్నికల వ్యవహారాల కమిటీ ఛైర్మన్ మర్రి శశిధర్‌రెడ్డి చెప్పారు. ఈ మేరకు ఆయన, సీఎం రేవంత్‌పై రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి పి.సుదర్శన్‌రెడ్డికి ఫిర్యాదు చేశారు. నియమావళిని ఉల్లంఘించినందుకు గాను సీఎం రేవంత్‌కు నోటీసులు జారీ చేయాలని కేంద్ర ఎన్నికల సంఘాన్ని కోరారు.

### మా అమ్మాయిని తెచ్చివ్వలేరు కదా!

మళ్లీ ఇలాంటి తప్పులు జరగవని ప్రభుత్వాలు భరోసా ఇవ్వాలి

ఆత్మహత్య చేసుకున్న నీట్ విద్యార్థిని సనా తల్లిదండ్రులు

2

## కుటుంబానికి అమ్మే సీఈవో

### మంచి పుస్తకాలే వ్యక్తిత్వ వికాసానికి పునాది: గవర్నర్ శుక్లా




**హైదరాబాద్, జూలై 25** కుటుంబాన్ని సమర్థవంతంగా నడిపించే తల్లే కుటుంబానికి నిజమైన సీఈవో అని గవర్నర్ శివప్రతాప్ శుక్లా వ్యాఖ్యానించారు. ఇదే భావనతో రచయిత భోగాడి ఉదయమూర్తి రాసిన 'ద సీఈవో షీ నెవర్ న్యూ షీ వాజ్' పుస్తకం సమాజానికి స్ఫూర్తినిచ్చే ఆలోచనను ముందుకు తెచ్చిందని కొనియాడారు. లోక్‌భవన్‌లోని సంస్కృతి కమ్యూనిటీ హాల్‌లో ఆ పుస్తకావిష్కరణ కార్యక్రమంతో పాటు హైదరాబాద్ స్టార్టప్ ఎకో సిస్టమ్స్ అవార్డ్స్–2026 ప్రధానోత్సవంలో గవర్నర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మంచి పుస్తకాలు వ్యక్తిత్వ వికాసానికి, ఆలోచనల పరిపక్వతకు దోహదపడతాయన్నారు. పుస్తకం హస్తభూషణం అనే భావనను నేటి తరం అలవరచుకోవాలని, సోషల్ మీడియాలో చెడు వైపు వెళ్లే బదులు మంచి పుస్తకాలను చదవాలని సూచించారు.

# 21 ఏళ్లకే చట్టసభలకు!

### - జెన్ జీకి పోటీ చేసే అవకాశం కల్పించాలి.. వారి గళం చట్టసభల్లో వినిపించాలి - అసెంబ్లీలో తీర్మానం చేసి పంపుతాం

### - ప్రధాన్ రాజీనామా విద్యార్థుల విజయమే - కాంగ్రెస్ కొవ్వొత్తుల ర్యాలీలో సీఎం రేవంత్




**హైదరాబాద్, జూలై 25** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి.. యువతకు సంబంధించి ఓ కీలక ప్రకటన చేశారు. దేశంలో 21 ఏళ్లు నిండిన యువతకు ఎమ్మెల్యేలుగా, ఎంపీలుగా పోటీ చేసే అవకాశం కల్పించాలని అన్నారు. వారిని చట్టసభలకు పంపించే బా?ధ్యత ప్రభుత్వాలపై ఉందన్నారు. ఈ మేరకు 21 ఏళ్లు నిండిన యువతకు చట్టసభల్లో అవకాశం కల్పించేలా రాజ్యాంగ సవరణ చేయాలని కోరుతూ రాష్ట్ర అసెంబ్లీలో తీర్మానం చేస్తామని ప్రకటించారు. ఆగష్టు మొదటివారంలో అసెంబ్లీ సమావేశాలను ఏర్పాటుచేసి.. ఈ అంశంపై చర్చించి, తీర్మానం చేసి ప్రధాని మోదీకి పంపిస్తామన్నారు. ఢిల్లీలో జంతర్‌మంతర్ వద్ద విద్యార్థులపై జరిగిన దాడి, కేంద్ర ప్రభుత్వ తీరుకు నిరసనగా శనివారం రాత్రి నెక్లెస్‌రోడ్‌లోని పీపుల్స్ ప్లాజా నుంచి ఇందిరాగాంధీ విగ్రహం వరకు కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన సంఘీభావ కొవ్వొత్తుల ర్యాలీలో సీఎం రేవంత్ పాల్గొన్నారు.

మిగతా 2లో...

# మా అమ్మాయిని తెచ్చివ్వలేరు కదా!

**మళ్లీ ఇలాంటి తప్పులు జరగవని ప్రభుత్వాలు భరోసా ఇవ్వాలి**

**మా కష్టం ఎవరికీ రాకూడదనే ఉద్యమంలో పాల్గొన్నాం**

**ఆత్మహత్య చేసుకున్న నీట్ విద్యార్థిని సనా తల్లిదండ్రులు**



**హైదరాబాద్ సిటీ, జూలై 25:**
విద్యార్థుల రాజీ లేని పోరాటానికి కేంద్రం తలవంచి విద్యాశాఖ మంత్రితో రాజీనామా చేయించడం మంచి పరిణామమని, కానీ.. ఎవరేం చేసినా తమ అమ్మాయిని మాత్రం తెచ్చివ్వలేరని హైదరాబాద్‌కు చెందిన నీట్ విద్యార్థిని షేక్ సనా తల్లిద్రండులు షేక్ జాఫర్ హుస్సేన్, షేక్ హాబీబున్నీసా ఆవేదన వ్యక్తం చేశారు. నీట్ ప్రశ్రపత్రృం లీక్ తర్వాత పరీక్ష రద్దు కావడంతో తీవ్ర నిరాశకు గురైన షేక్ సనా.. గతనెల 20న ఆత్మహత్య చేసుకుంది. తాజా పరిణామాల నేపథ్యంలో షేక్ సనా తల్లిదండ్రులను 'ఆంధ్రజ్యోతి' పలకరించింది. ప్రస్తుతం ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాతోనే ఈ సమస్య పరిష్కారం అవుతుందని అనుకోవడం లేదని వారు చెప్పారు. డాక్టర్ అవ్వాలని కలలుగన్న తమ కూతురిని ఈ వ్యవస్థలోని అవినీతి పొట్టన పెట్టుకుందని ధ్వజమెత్తారు. తమకు వచ్చిన కష్టం మరెవ్వరికి రాకూడదని కన్నీటి పర్యంతమయ్యారు. అందుకే పట్టరాని దుఃఖంలో ఉండి కూడా జంతర్ మంతర్ వెళ్లి విద్యార్థుల ఉద్యమానికి సంఘీభావం తెలిపామని చెప్పారు. కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) వ్యవస్థాకుడు అభిజిత్‌తోపాటు సౌరబ్ దాస్, అశుతోష్ ఇతర ప్రతినిధులతో మాట్లాడ డం తమకు ఎంతో ధైర్యాన్ని ఇచ్చిందన్నారు. ఉద్య మానికి మద్దతుగా వారం రోజులు ఢిల్లీలోనే ఉండి తాము కూడా నిరసన తెలిపినట్లు చెప్పారు. "మా సొంత ఊరు కడప జిల్లాలోని ప్రొద్దుటూరు. గత ఏడాది నీట్‌లో ఆశించిన ఫలితం రాకపోవడంతో షేక్ సనా లాంగ్ టర్మ్ కోచింగ్ తీసుకుంది. మేలో జరిగిన నీట్ పరీక్ష చాలా బాగా రాశానని చెప్పింది. మంచి కాలేజీలో సీటు వస్తుందని ఆశించాం. ప్రశ్నపత్రం లీకేజీతో నీట్ రద్దు కావడంతో సనా తల్లడిల్లిపోయింది. ఏడాది పాటు చదివిన సిలబస్‌ను తిరిగి నెలలో రివిజన్ చేయగలనా? అని బాధపడి ఏడ్చింది. ఇంటిల్లిపాది ఓదార్చాం. అంతలోనే గదిలోకి వెళ్లి ఉరివేసుకుంది. ఎవరో చేసిన తప్పులకు మాకు జీవితకాల శోకం మిగిలింది" అని చెబుతూ వారు కన్నీటి పర్యంతమయ్యా రు. విద్యాశాఖ మంత్రి మారినంత మాత్రాన ఇలాంటి అక్రమాలు మళ్లీ జరగవని నమ్మకం ఏంటని నిలదీ శారు. ఇకపై ప్రశ్న పత్రాల లీకేజీలు, మూల్యాంకనంలో లోపాలు, అవినీతి వంటివి చోటుచేసుకోనివ్వమని ప్రభుత్వాలు భరోసా ఇవ్వాలి అని డిమాండ్ చేశారు.

**ఇదంతా వారి కోసమే: అభిజీత్ దీప్కే**
ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేసిన వెంటనే ఢిల్లీలో ని జంతర్ మంతర్ వద్ద నిరసన ప్రదర్శన చేస్తున్న వేదికపై నుంచి సీజేపీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే మాట్లాడారు. నీట్ పేపర్ లీకేజీ వల్ల ఆత్మహత్య చేసుకున్న షేక్ సనా సహా 20 మంది విద్యార్థుల చిత్రాలను ప్రదర్శించారు. ఆ విద్యార్థుల పేర్లు చదివి వినిపించిన అభిజీత్ దీప్కే.. తాము చేపట్టిన ఉద్యమం, సాధించిన ఈ విజయం ఆ విద్యార్థుల కోసమేనని పేర్కొన్నారు.

# సమరీతిలో లేని ఇచ్చిపుచ్చుకోవడాలు!



అమెరికా, భారత్‌ల మధ్య వాణిజ్య చర్చలు ఎట్టకేలకు ఒక కొలిక్కి వచ్చాయి. ఉభయ దేశాల ప్రభుత్వాలు 2026 ఫిబ్రవరి 6న ఒక సంయుక్త ప్రకటన జారీ చేశాయి. 'అది ఏమిటి?'. ఇది ఆ సంయుక్త ప్రకటనకు యోగ్యమైన ప్రశ్న. ఆ సంయుక్త ప్రకటన అంతులేని ఊహాగానాలను పురిగొల్పింది. దానిపై అనేక సందేహాలు వ్యక్తమవుతున్నాయి. భారత ప్రభుత్వం వాణిజ్య ఒప్పందం వివరాలను విపులంగా వెల్లడించకపోవడం వల్ల ఆ అనుమానాలు పెరిగాయేగానీ తొలగిపోలేదు, తగ్గలేదు. ఉభయ దేశాల మధ్య వాణిజ్య ఒప్పందం ఎలా ఉండాలనే విషయాన్ని ప్రభావదాయకంగా నిర్ణయించిందీ, నిర్దేశించిందీ అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ అన్నది నిరాకరించలేని వాస్తవం. కనుక ఆ సంయుక్త ప్రకటనలోని అంశాలు అమెరికాకు ఆందోళన కలిగించక పోవచ్చు గానీ భారత్‌కు తప్పకుండా కలవరం కలిగిస్తున్నాయి. ఉభయ దేశాల మధ్య వాణిజ్య చర్చలలో పాల్గొన్న భారత్ ప్రతినిధులు గత ఏడాది తాము అమెరికాతో ఒక ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం కుదుర్చుకునే విషయమై సంప్రదిం పులు జరుపుతున్నామని పదే పదే ప్రకటించారు. సమీప భవిష్యత్తులోనే అమెరికాతో ఒక ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం కుదరనున్నదని భారత వాణిజ్య మంత్రి స్వయంగా అనేక మార్లు చెప్పారు. 2025 సంవత్సరాంతంలోగానే ఇండో--అమెరికా ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం తప్పక ఖరారు అవుతుందని కూడా ఆయన ప్రకటించారు. తీరా కొద్దిరోజుల క్రితం సంయుక్త ప్రకటన ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం కాదు. అది ఒక మధ్యంతర ఒప్పందం కూడా కాదు; అది ఒక మధ్యంతర ఒప్పందానికి ఒక చట్రం మాత్రమే. కొండను తవ్వి ఎలుకను పట్టుకున్నాం సుమా! సంయుక్త ప్రకటన జారీ అయిన తరువాత అమెరికా --భారత్ వాణిజ్య ఒప్పందం పరస్పర ప్రయోజనకరమని ఇరు పక్షాలూ ప్రకటించాయి. ఈ వాదన పాఠకుని ఇంగితాన్ని అవమానపరచడమే. సంయుక్త ప్రకటనను పైపైన పరిశీలించినా సదరు ఒప్పందం పరస్పర ప్రయోజనాల ప్రాతిపదికన లేనే లేదని స్పష్టమవుతుంది. ఇప్పుడు ఆ సంయుక్త ప్రకటనను నిశితంగా చూద్దాం: అమెరికా పారిశ్రామిక సరుకులు, ఆహార, వ్యవసాయ ఉత్పత్తులలో చాలా వాటిపై భారత్ సుంకాలను పూర్తిగా తొలగిస్తుంది లేదా గణనీయంగా తగ్గిస్తుంది. ఇందుకు అనుగుణంగా భారత్ ఎగుమతులపై విధించే సుంకాలను అమెరికా (2025 ఏప్రిల్ 2న విధించిన 25 శాతం నుంచి) 18 శాతానికి తగ్గిస్తుంది. జౌళి ఉత్పత్తులు, వస్త్రోత్పత్తులు, చర్మ ఉత్పత్తులు, పాదరక్షలు, ప్లాస్టిక్స్, రబ్బర్, సేంద్రియ రసాయనాలు, గృహాలంకరణ సామగ్రి, చేతి వృత్తుల ఉత్పత్తులు, నిర్దిష్ట యంత్రాలు మొదలైన భారతీయ సరుకులపై అమెరికా సుంకాలు 18 శాతానికి తగ్గనున్నాయి. మధ్యంతర ఒప్పం దాన్ని విజయవంతంగా అమలుఎ౯రచిన తరువాత జెనరిక్ ఫార్మాస్యూటికల్స్, ముత్యాలు, వజ్రాలు, విమానాల విడిభాగాలు మొదలైన వాటిపై సుంకాలను అమెరికా తొలగిస్తుంది. భారత్ సుంకాలు పూర్తిగా తొలగించవలసి ఉండగా అమెరికా 18 శాతం సుంకాలు విధిస్తుంది-- ఇందులో సుంకాలు పరస్పర ప్రయోజనకరంగా ఉండేందుకు దోహదం చేసేది ఏమైనా ఉన్నదా?! అమెరికా వైద్య పరికరాల వాణిజ్యంలోను, అమెరికా ఐసీటీ సరుకుల విషయంలో పరిమితులతో కూడిన లైసెన్సింగ్ విధానం రద్దు చేసేందుకు సుదీర్ఘకాలంగా ఉన్న అవరోధాలను తొలగించేందుకు భారత్ అంగీకరించింది. అమెరికా ఆహార, వ్యవసాయోత్పత్తుల ఎగుమతులపై సుంకాలేతర అవరోధాలను తొలగించేందుకు కూడా భారత్ అంగీకరించింది. అయితే ఇందుకు అనుగుణంగా నిర్ణయాలు తీసుకోవల్సిన బాధ్యత అమెరికాకు లేదు. సుంకాలేతర అవరోధాలను తొలగించడం భారత్ తప్పనిసరి బాధ్యత కాగా అటువంటి బాధ్యత అమెరికాకు లేదు! ఇది ఎలా పరస్పర ప్రయోజనానికి తోడ్పడుతుంది?; రాబోయే అయిదు సంవత్సరాలలో భారత్ 500 బిలియన్ డాలర్ల విలువైన అమెరికా ఇంధన ఉత్పత్తులు, విమానాలు, విమాన విడిభాగాలు, విలువైన లోహాలు, టెక్నాలజీ ఉత్పత్తులు, కోకింగ్ కోల్ (ఉక్కు తయారీలో ఉపయోగించే బొగ్గు)ను కొనుగోలు చేస్తుంది. గ్రాఫిక్స్ ప్రాసెసింగ్ యూనిట్లు, డేటా సెంటర్స్‌లో ఉపయోగించే ఇతర ఉపకరణాలు మొదలైన టెక్నాలజీ ఉత్పత్తుల వాణిజ్యాన్ని ఉభయ దేశాలు గణనీయంగా పెంపొందించుకున్నాయి. ప్రస్తావిత సరుకులు అన్నీ అమెరికా ఎగుమతులేకానీ, అమెరికా కొనదలుచుకున్న భారత్ ఉత్పత్తులు కావు. ఇటువంటి ఏకపక్ష వాణిజ్యం పరస్పర లబ్ధినిస్తుందా? సంయుక్త ప్రకటనతో పాటు జారీ చేసిన ఒక ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌లో భారత్ చేపట్టనున్న 'ప్రధాన చర్యల' గురించి అమెరికా అధ్యక్షుడు ప్రస్తావించారు. రష్యా నుంచి చమురు ప్రత్యక్ష, పరోక్ష కొనుగోళ్లను నిలిపివేసేందుకు, అమెరికా ఇంధన ఉత్పత్తుల కొనుగోళ్లకు, అమెరికాతో మధ్యంతర ఒప్పంద చట్రాన్ని రక్షణ రంగంలో సహకారానికి కూడా విస్తరింపజేసేందుకు భారత్ కట్టుబడి ఉన్నది. ఈ కారణంగా 2025 ఆగస్టు 6న భారత్ తనపై విధించిన 25శాతం అదనపు సుంకాన్ని ఉపసంహరించుకునేందుకు అమెరికా అధ్యక్షుడు నిర్ణయం తీసుకున్నారు. మూడు కీలక అంశాలలో భారత్ నుంచి హామీ పొంది, అందుకు ప్రత్యుపకారంగా అమెరికా ఎటువంటి సానుకూల నిర్ణయాలు తీసుకోపోవడం పరస్పర ప్రయోజనకర సూత్రానికి అనుగుణంగా ఉన్నదా? రష్యా నుంచి చమురు ప్రత్యక్ష లేదా పరోక్ష కొనుగోలును భారత్ పునఃప్రారంభిస్తే భారతీయ సరుకులపై 25శాతం దండనాత్మక సుంకం విధింపుతో సహా అదనపు కఠిన చర్యలు చేపట్టే విషయాన్ని అమెరికా ప్రభుత్వం పరిగణనలోకి తీసుకుంటుంది: ఇది బెదిరింపు కాదా? 2026 ఫిబ్రవరి 6న ఉభయదేశాలు అంగీకరించిన వాణిజ్య ఒప్పందం రష్యా చమురు అనే నిర్దిష్ట అంశంపై ఆధారపడి ఉన్నది. భారత్ ఎట్టి పరిస్థితులలోను రష్యా నుంచి చమురు కొనుగోలు చేయకూడదు. అని అమెరికా నిర్దేశించింది. దాన్ని భారత్ అంగీకరించింది. అమెరికా బెదిరింపు, భారత్ విధేయత మధ్య పరస్పర ప్రయోజనాలకు తోడ్పడేది ఏమైనా ఉన్నదా? 2025 ఏప్రిల్ 2న భారతీయ సరుకులపై అమెరికా సుంకాలు 3శాతంగా మాత్రమే ఉన్నాయి. భారత్‌కు ద్వైపాక్షిక వాణిజ్య మిగులు సమకూరుతున్నందున డోనాల్డ్ ట్రంప్ తన ఎమర్జెన్సీ అధికారాలను ఉపయోగించి భారత్ ఎగుమతులపై సుంకాలను 25శాతానికి పెంచారు. ఇప్పుడు వాటిని 18శాతానికి తగ్గించారు. ట్రంప్ రెండోసారి అధికారంలోకి వచ్చిన తరువాత భారత్ సహా వివిధ దేశాలపై విధించిన ప్రతీకార సుంకాల చట్టబద్ధత అంశం ఇప్పుడు అమెరికా సుప్రీంకోర్టు విచారణలో ఉన్నది. సుంకాల పెంపుదల రాజ్యాంగ విరుద్ధమని అమెరికా సుప్రీంకోర్టు తీర్పు ఇస్తే భారత్‌కు ఎనలేని మేలు జరుగుతుంది. సుంకాల విషయంలో పూర్వ స్థితిని ఉభయ దేశాలు పునరుద్ధరించవలసి ఉంటుంది. భారత్‌కు ఎటువంటి ప్రయోజనకర రాయితీలు ఇవ్వకుండానే అమెరికా మన నుంచి అనేక రాయితీలను సాధించుకున్నది. ఇదేమి ఇచ్చి పుచ్చుకోవడం? ఆదాన ప్రదానాలు అసమ రీతిలో ఉండడం న్యాయబ ద్ధమేనా? ఉక్కు, అల్యూమినియంలపై సుంకాలు 50శాతం నిలిచిపోతాయి, ఆటోమొబైల్స్ విడిభాగాలపై సుంకాలు 25శాతంగా ఉండిపోతాయి. అయితే అమెరికా పారిశ్రామిక వస్తువులు, వ్యవసాయ ఉత్పత్తులు, ఎర్ర జొన్నలు, సోయాబీన్ ఆయిల్, వైన్స్, ఇంకా ఆటోమొబైల్స్, ఎర్ర జొన్నలు, హై--ఎండ్ మోటార్ సైకిల్స్ మొదలైన వాటిపై ఆ దేశం బాగా ప్రయోజనకరమైన రాయితీలను ఇస్తుందని అంతర్జాతీయ వాణిజ్య వ్యవహారాల నిపుణుడు అజయ్ శ్రీవాస్తవ ఎత్తి చూపడం గమనార్హం. రాబోయే అయిదేళ్ల కాలంలో భారత్ 500 బిలియన్ డాలర్లు వెచ్చించి అమెరికా నుంచి కొనుగోలు చేసేది ఏమిటి? ఇదొక పెద్ద ప్రశ్న. అంతేకాదు, చిక్కు ప్రశ్న కూడా, సందేహం లేదు.

## నేడు జూరాలను..

(మొదటిపేజీ తరువాయి)

వరద చేరే అవకాశముంది. జూరాల జలాశయంలో 9.650 టీఎంసీలకు ప్రస్తుతం 5.042 టీఎంసీల నిల్వ ఉంది. ప్రాజెక్టులోకి వరద భారీగా వస్తేనే ఎత్తిపోతల పథకాలతో పాటు కాలువలకు నీరు విడుదలయ్యే అవకాశ ముంది. ఇటు కృష్ణా ఉప నది తుంగభద్రపై కర్ణాటకలో ఉన్న తుంగభద్ర జలాశయం సామర్థ్యం 105.79 టీఎంసీలు కాగా, నిలకడ గా 14,281 క్యూసెక్కుల వరద వస్తుండ డంతో నిల్వలు 30.38 టీఎంసీలకు చేరాయి.

**మేడిగడ్డకు 1.22 లక్షల క్యూసెక్కులు..**
మేడిగడ్డ బ్యారేజీకి ఇన్‌ఫ్లో క్రమంగా పెరుగుతోంది. శుక్రవారం వరకు 22 వేల క్యూసెక్కులున్న ఇన్‌ఫ్లో శనివారం సాయంత్రానికి 1.22 లక్షల క్యూసెక్కులుగా నమోదైంది. ఎగువన కురుస్తున్న వర్షాలతో ఇన్‌ఫ్లో క్రమంగా పెరుగుతోందని అధికారులు తెలిపారు. ప్రస్తుతం బ్యారేజీ వద్ద 2.7 మీటర్ల ఎత్తులో గోదావరి ప్రవాహం ఉన్నట్టు వెల్లడించారు.

## మోదీ దిగిపోయే ..

(మొదటిపేజీ తరువాయి)

విద్యార్థుల నిరసనలు కేవలం ప్రశ్నపత్రం లీక్‌కే పరిమితం కాదు. ప్రతిపక్షం తరఫున కూడా ప్రభుత్వానికి ఒక హెచ్చరిక. మోదీ ప్రభుత్వం అణచివేసిన ప్రతి రైతు, కార్మికుడు, పేదలు, మధ్యతరగతి ప్రజలు.. అన్ని వర్గాలు కూడా ధైర్యంగా నిలబడాలి. మోదీ అనేది గతం.. విద్యార్థులు దేశ భవిష్యత్తు. గతం ఎప్పుడూ భవిష్యత్తుపై విజయం సాధించలేదు" అని పేర్కొన్నారు. విద్యా వ్యవస్థ విధ్వంసానికి, అవినీతికి, అసమర్థతకు ప్రతీకగా నిలిచిన ధర్మేంద్ర ప్రధాన్ వెళ్లిపోవడం మంచి పరిణామమని వ్యాఖ్యానించారు.

**తప్పు చేస్తే తలవంచాల్సిందే: ఖర్గే**
ఏ ప్రభుత్వమైనా సరే తప్పు చేస్తే ప్రజల ముందు తలవంచాల్సిందేనని ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గే పేర్కొన్నారు. విద్యార్థుల తరఫున, అవినీతి ప్రభుత్వం వల్ల పిల్లలను కోల్పోయిన కుటుంబాల తరఫున, యువత తరఫున పార్లమెంటులో, బయటా గళం విప్పిన ప్రతిపక్షాలు, ధైర్యంగా పోరాడిన విద్యార్థులు సాధించిన విజయమిదని వ్యాఖ్యానించారు. మోదీ ఇన్‌స్టాలో వీడియోలు పెట్టడం, ఫాలోవర్లు పెరిగినందుకు కృతజ్ఞతలు చెప్పడం వంటివి పక్కనపెట్టి.. మొదట విద్యార్థులకు క్షమాపణలు చెప్పాలని కాంగ్రెస్ అగ్రనేత ప్రియాంకా గాంధీ డిమాండ్ చేశారు.

**ఇది ప్రజాస్వామ్య విజయం: కేజ్రీవాల్**
విద్యార్థుల ఆందోళనకు మోదీ ప్రభుత్వం దిగిరావడం, ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా ప్రజాస్వామ్య విజయమని ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్ పేర్కొన్నారు. ఈ విజయం సాధించిన యువతను అభినందించారు. ఇక ఆర్జేడీ నేత తేజస్వియాదవ్, ఎస్పీ చీఫ్ అఖిలేష్ యాదవ్, టీఎంసీ ఎంపీ మహువా మొయిత్రా తదితరులు విద్యార్థులను అభినందించారు. ప్రభుత్వ అణచివేతపై ఇది గొప్ప విజయమని అభివర్ణించారు.

**విద్యార్థులకు బాలీవుడ్ ప్రముఖుల అభినందనలు**
ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా నేపథ్యంలో బాలీవుడ్ ప్రముఖులు విద్యార్థులను, సీజేపీని అభినందిస్తూ సామాజిక మాధ్యమాల్లో పోస్టులు పెట్టారు. హీరోయిన్ సోనాక్షి సిన్హా.. ప్రధాన్ రాజీనామా, దీప్కే స్పందన వీడియోను ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్టు చేస్తూ.. చప్పట్లతో కూడిన ఎమోజీని, 'భాయ్ చాలా బాగా చేశారు' అనే క్యాప్షన్‌ను జత చేశారు. ప్రియాంకా చోప్రా, విజయ్‌వర్మ, వీర్ దాస్, మలైకా అరోరా, డయానా పెంటీ తదితరులు కూడా విద్యార్థులను అభినందిస్తూ పోస్టులు పెట్టారు.

## 21 ఏళ్లకే...

(మొదటిపేజీ తరువాయి)

పార్లమెంటులో రాహుల్‌గాంధీ, మల్లికార్జున ఖర్గేల నేతృత్వంలో ఆ బిల్లును ఆమోదించేలా కాంగ్రెస్ పార్టీ ప్రయత్నం చేస్తుందని హామీ ఇస్తున్నా. ఐటీ, విద్యాశాఖ, ఇతర అత్యంత కీలకమైన శాఖలకు 21 ఏళ్లు నిండిన యువత మంత్రులైతే.. తప్పకుండా దేశ భవిష్యత్ మారుతుంది. కచ్చితంగా ప్రపంచంతో పోటీ పడతాం" అని సీఎం రేవంత్ అన్నారు. పార్లమెంటులో 543 మంది ఎంపీలు ఉన్నారని, కానీ.. అందులో జెన్‌జీ ప్రాతినిధ్యం కేవలం ఒక్క శాతానికి లోపే ఉందని పేర్కొన్నారు. దేశంలో 30 శాతం జనాభా ఉన్న యువ కెరటాలకు చట్టసభల్లో ప్రవేశం కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందన్నారు. 61వ రాజ్యాంగ సవరణ ద్వారా 18 ఏళ్లకే ఓటుహక్కును రాజీవ్‌గాంధీ కల్పించారని సీఎం రేవంత్ తెలిపారు. 73, 74వ సవరణలు చేసి 21 ఏళ్లకే స్థానిక సంస్థల్లో, జడ్పీ చైర్మన్‌లుగా, మేయర్లుగా అవకాశాన్ని మాజీ ప్రధాని పీవీ నర్సింహరావు, కాంగ్రెస్ ప్రభుత్వం కల్పించిందన్నారు. సివిల్ సర్వీసులకు 21 ఏళ్ల అర్హత ఉండడం వల్లే 35 ఏళ్ల క్రితం శ్రీలక్ష్మి 21 ఏళ్లకే ఐఏఎస్ అయ్యారని, ఇటీవల మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన అనన్య 22 ఏళ్లకు ఐఏఎస్ అయ్యారని తెలిపారు. వీరే కాకుండా 32 ఏళ్ల క్రితం 22 ఏళ్లకే ఐపీఎస్ సాధించిన సీవీ ఆనంద్ ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రానికి డీజీపీగా ఉన్నారని గుర్తు చేశారు. అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికలకు 25 ఏళ్లు, శాసనమండలి, రాజ్యసభకు వెళ్లేందుకు 30 ఏళ్ల వయసు ఉండాలనే నిబంధన పెట్టారని తెలిపారు. కానీ, జర్మనీ, బ్రిటన్ లాంటి దేశాల్లో 18 ఏళ్లు పూర్తయితే చట్టసభలకు వెళ్లవచ్చని, సింగ్‌పూర్‌లో 21 ఏళ్లకు దేశ ప్రధాని కూడా కావచ్చని అన్నారు.

## 'విద్యా హక్కు' ఇకనైనా అమలవుతుందా?

'విద్యా హక్కు' ఇకనైనా సుప్రీంకోర్టు ఇటీవల ఒక చరిత్రాత్మక తీర్పు ఇచ్చింది. 'ఒక ఆటో డ్రైవర్ లేదా వీధి వ్యాపారి బిడ్డ, ధనవంతుల బిడ్డతో కలిసి పాఠశాలలో ఒకే బెంచీపై కూర్చోవడం అనేది సహజ మైన, నిర్మాణాత్మకమైన ప్రక్రియగా మారాలి. ఇది కేవలం ఒక సంక్షేమ పథకం కాదు. ఆర్టికల్ 21ఏ, 39(ఎఫ్) కింద దేశం చిన్నారులకు ఇచ్చిన హక్కు' అని కోర్టు పేర్కొంది. కులం, తరగతి లేదా ఆర్థిక స్థితిగతుల ఆధారంగా ఉండే 'అనుమానాస్పద గుర్తింపులను' పక్కన పెట్టి, విద్యార్థులు ఒకరితో ఒకరు మమేకంగా ఉండటానికి సెక్షన్ 12 దోహదపడుతుందని ధర్మాసనం వివరించింది. ప్రైవేట్, అన్‌ఎయిడెడ్ పాఠశాలలు ఒకటవ తరగతిలో కనీసం 25శాతం సీట్లు ఉచిత విద్య కోసం సామాజికంగా వెనుకబడిన వర్గాల పిల్లలకు తప్పనిసరిగా కేటాయించాలి. విద్యాహక్కు చట్టం అమలుచేయని రాష్ట్రాలు, ముఖ్యంగా తెలంగాణ, ఈ తీర్పును గంభీర హెచ్చరికగా తీసుకుని తక్షణ చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉంది.

## డీజీపీ గారూ..!

# మంచిర్యాల జిల్లాపై ఓసారి కన్నేయండి..!!

- బాధితులే నిందితులుగా మారితే అది ఏ చట్టం అనుకోవాలి సారూ..?
- ఆ స్టేషన్‌లో నమోదైన కేసుల పై ఉన్నతస్థాయి విచారణ జరిపితే డొల్లతనం బట్టబయలు
- బాధితులకు న్యాయం చేస్తేనే ఖాకీ చొక్కా ప్రతిష్ట పదిలం
- జిల్లాలోని ఓ సర్కిల్ ఇన్ స్పెక్టర్ పై వెల్లు వెత్తుతున్న ఆరోపణలు

**మంచిర్యాల,జూలై 25,(మన సమాజం):**
జిల్లాలోని ఓ పోలీస్‌స్టేషన్‌లో సీఐ వ్యవహారశైలిపై తీవ్ర ఆరోపణలు వెల్లు వెత్తుతున్నాయి. న్యాయం కోసం పోలీసులను ఆశ్రయిస్తున్న బాధితులనే నిందితులుగా మార్చి, అక్రమ కేసులు బనాయిస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారనే ఆరోపణలు స్థానికంగా తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. గతంలో జిల్లాలోని మరో పోలీస్ స్టేషన్‌లో పని చేసిన సమయంలోనూ ఇదే తరహా వ్యవహారశైలితో అక్రమ కేసులు నమోదు చేశారనే విమర్శలు సదరు సీఐ పై ఉన్నాయి. ఆయన పనితీరు, ప్రవర్తన నచ్చకపోవడంతో ప్రజా ప్రతినిధులు సైతం ఆయనకు మరోసారి అవకాశం ఇవ్వకుండా మరొక అధికారికి అవకాశం కల్పించారనే ప్రచారం ఉంది. అయినప్పటికీ ఎక్కడ పనిచేసినా వివాదాలు, ఆరోపణలు ఆయనను వెంటాడుతుండటం పోలీసు శాఖలో చర్చకు దారితీస్తోంది. ఒక పోలీసు అధికారి తీరుతో బాధితులే నిందితులుగా మారుతున్నారనే భావన ప్రజల్లో కలిగితే అది కేవలం ఒక అధికారిపై వచ్చిన ఆరోపణగా చూడలేం.. మొత్తం పోలీసు వ్యవస్థపై ప్రజలకు ఉన్న నమ్మకానికే అది మచ్చగా మారుతుందనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి.

### డీజీపీ సార్ దృష్టి సారిస్తేనే..

ఆ సర్కిల్ పరిధిలో బాధితులు నేరస్తులుగా మారుతున్న నేపథ్యంలో అందుకే డీజీపీ గారు ప్రత్యేకంగా దృష్టి సారిస్తేనే బాగుంటుందని అంటున్నారు. సదరు పోలీస్ స్టేషన్‌లో ఇటీవల నమోదైన కేసులు, వాటి వెనక ఉన్న వాస్తవాలు, ఫిర్యాదులపై పోలీసులు వ్యవహరించిన తీరును ఉన్నతస్థాయి అధికారులతో నిష్పక్షపాతంగా విచారణ చేయించాలని ప్రజలు కోరుతున్నారు. ఆరోపణలు నిజమైతే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, ఆరోపణలు నిరాధారమైతే వాస్తవాలను ప్రజలకు వెల్లడించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. డీజీపీ గారు ఒక్కసారి మంచిర్యాల జిల్లాపై, ముఖ్యంగా సదరు పోలీస్‌స్టేషన్‌పై కన్నేసి సమగ్ర



విచారణ జరిపిస్తేనే బాధితులకు న్యాయం జరుగుతుందనే నమ్మకం కలుగుతుంది.. పోలీసులపై ప్రజల్లో విశ్వాసం పెరుగుతుంది.

### ఖాకీ ప్రతిష్ట కాపాడండి..

గతం నుండి ఆ సర్కిల్ ఇన్ స్పెక్టర్ పని తీరు వివాదాస్పదమే. ఏకపక్షంగా వ్యవహరిస్తూ తన అధికారాన్ని దుర్వినియోగం చేయడం ఆయన షరా'మామూలు'గా తీసుకుంటారనే విమర్శలు అయిన పై లేకపోలేదు. ఎన్ని ఆరోపణలు, డిపార్ట్ మెంట్ పై విమర్శలు వచ్చినా.. అవేవీ పరిగణనలోకి తీసుకోకుండా తన వ్యక్తిగత చట్టాన్ని అమలు చేయాలని చూస్తాడని చెబుతుంటారు. ఇప్పటికైనా డీజీపీ స్థాయి ఉన్నతాధికారులు జోక్యం చేసుకుంటేనే ఆ సర్కిల్ ఇన్ స్పెక్టర్ వెకిలి చేష్టలు నియంత్రణలోకి వచ్చే అవకాశం ఉందని సర్కిల్ పరిధి ప్రజలు అభిప్రాయ పడుతున్నారు. నిష్పక్షపాతంగా, నిక్కచ్చిగా ఉంటేనే బాధితులకు పోలీస్ స్టేషన్లు అంటే నమ్మకం పెరుగుతుందని, ఖాకీ బట్టలపై పడుతున్న కళంకాన్ని తొలగించే అవకాశం ఉంటుందని కోరుతున్నారు.

# అక్రమ అరెస్టులతో మమ్మల్ని ఆపలేరు

- మంత్రి, ఎంపీలపై మండిపడ్డ బీఆర్ఎస్ నేతలు
- ప్రతిపక్షాల గొంతునొక్కే కుట్ర మానుకోవాలని డిమాండ్

**మన సమాజం/చెన్నూరు:**
అక్రమ అరెస్టులతో బాల్క సుమన్ సైనికులను ఆపలేరని శనివారం రోజున స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బీఆర్ఎస్ నేతలు పేర్కొన్నారు. చెన్నూరులో పోలీసులను అడ్డుపెట్టుకొని మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి ప్రతిపక్షాల గొంతు నొక్కేసే కుట్ర చేస్తున్నాడని, అందులో భాగంగానే తమ నేతలను, కార్యకర్తలను అక్రమంగా అరెస్టు చేస్తూ, బైండొవర్లు చేస్తున్నట్లు వారు ఆరోపించారు. పక్క నియోజకవర్గాల్లో సొంత పార్టీ నేతలే అడ్డుకొని వెనక్కి పంపినా మంత్రి గడ్డం వివేక్, ఎంపీ వంశీకృష్ణల తీరులో మార్పు రాలేదని వారు ఎద్దేవా చేశారు. తెలంగాణలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ యాభై ఉద్యోగాలు కూడా ఇవ్వలేదని ఎంపీ గడ్డం వంశీకృష్ణ చేసిన వాక్యలు హాస్యాస్పదం అని, చెన్నూరు యువతకు 40వేల ఉద్యోగాలు ఇస్తానని మోసపూరిత హామీ ఇచ్చి గద్దెనెక్కిన మీ తండ్రిగారిని నిలదీసి చెన్నూరు యువతకు 40వేల ఉద్యోగాలు ఇచ్చి మీ మాట నిలబెట్టుకోవాలని వారు సూచించారు. చెన్నూరు ప్రజలకు ఇచ్చిన హామీలను గూర్చి తండ్రీ కొడుకులను నిలదీసినా, వారి అనుచరులు చేస్తున్న అక్రమాలను గూర్చి ప్రశ్నించినా మంత్రి వివేక్ జీర్ణించుకోలేక అక్రమ అరెస్టులతో తమని అడ్డుకోవాలని చూస్తున్నాడని, అరెస్టులు చేసి అక్రమ



కేసులు బాణాయించినంత మాత్రాన తమని ఆపలేరనే విషయాన్ని గమనించి మంత్రి చిల్లర పనులు మానుకోవాలని వారు సూచించారు. మరోమారు ఈ చర్యలు పునరావృతం అయితే ఊరుకోబోమని, నియోజకవర్గం అంతా నిరసనలు చేపట్టి మంత్రి ఆగడాలను ప్రజల ముందు ఎండగడతామని బీఆర్ఎస్ నేతలు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మంత్రి బాపు, మాజీ జడ్పీటీసీ మోతె తిరుపతి, నాయకులు మాణిశెట్టి శ్రీనివాస్, రెవెల్లి మహేష్, మేడ సురేష్, తుమ్మ రమేష్, సాంబా గౌడ్, బుర్ర రాకేష్, విద్యాసాగర్, ఎండీ నయాబ్, తిరుపతి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# అసలు ఊహించామా ఇంతమంది పాఠకులను !

2022 వరకూ తెలుగు సాహిత్య స్థితిగతులు బయట ప్రపంచం దృష్టిలో పెద్ద చడీచప్పుడు లేకుండా ఉండేవి. ఉన్న కొద్దిమంది రచయితలో వారిలో వారు సాహిత్యాన్ని గురించి, రచనలను గురించి చర్చించుకుంటూ ఉండేవారు. ఒకరు రాసింది ఇంకొకరు చదవరనీ, సాహిత్యం పట్ల యువతలో ఆసక్తి సన్నగిల్లిపోతోందనీ రకరకాలుగా మాట్లాడుకుంటూ ఉండేవారు. ఈ పరిస్థితిని మార్చడానికి తోచిన పద్ధతిలో కొంతమంది సాహిత్యవేత్తలు, ప్రభుత్వేతర సంస్థలు ప్రయత్నాలు చేస్తూండేవి. నవలల పోటీలు నిర్వహించడం, ఉత్తమ కథలను ఎంపిక చేసి సంచికలు తీసుకురావడం వగైరా ప్రయత్నాలు అందులో భాగంగా ఉండేవి.

కానీ, ఇవేమీ ఆ కాస్త సాహిత్యలోకాన్నీ దాటుకుని పుస్తకాలు ముట్టుకోని జనాలపై ప్రభావం చూపించేవి కాదు. ఎవరైనా పుస్తకాలు చదవడానికి ఆసక్తి చూపించినా ఇళ్ళలో పెద్దవాళ్ళ నుంచి కాలేజీ లెక్చరర్ల వరకూ ప్రతీవారూ ఇంగ్లీష్ పుస్తకాలు చదవమని ప్రోత్సహించేవారు. ఇంగ్లీష్ పుస్తకాలు చదివితే కనీసం ఇంగ్లీష్ అయినా నేర్చుకోవచ్చు అని ఉచిత సలహాలు వచ్చేవి. ఇక క్రమేపీ డిజిటల్ కంటెంట్, అందులోనూ రీల్స్, షార్ట్స్ వంటివి ప్రాచుర్యం చెందుతూ ఉండడంతో అసలంటూ పుస్తకాలకే చోటు తగ్గిపోతున్న ప్రపంచంలో తెలుగు పుస్తకాలకు కాలం చెల్లిపోయినట్టే అందరూ భావించారు. మొత్తంగా, ఒక పుస్తకం 2000 నుంచి 4000 వేల కాపీలు విడుదలైన కొద్ది సంవత్సరాల్లో అమ్మగలిగితే అప్పట్లో గొప్ప విజయం సాధించినట్టే. బహుశా, కొద్ది మినహాయింపులు తప్ప పలు భారతీయ భాషల సాహిత్యవేత్తలు, పాఠకులు ఈ పరిస్థితిని రిలేట్ చేసుకోగలరు అనుకుంటాను. అయితే, 2024-25 సంవత్సరాల్లో ఈ పరిస్థితి పూర్తిగా మారిపోయింది. 2023 వరకూ తెలుగులో అత్యధికంగా అమ్ముడుపోయిన పుస్తకాల కేటగిరీలో కొన్ని వేల కాపీలు అమ్ముడైన పుస్తకాలూ, ఆంగ్ల బెస్ట్ సెల్లర్ల తాలూకు అనువాదాలూ, కొన్ని దశాబ్దాల క్రితం నాటి క్లాసిక్స్ వంటివి ఉండడం పరిపాటి కాగా ఈ స్థితి 2024 నాటికి మారిపోయింది. ఐర్లాండ్‌లో స్థిరపడ్డ ఎన్నారై రవి మంత్రి రాసిన ఒక కొత్త ప్రేమకథాత్మక నవల-'అమ్మడైరీలో కొన్ని పేజీలు' 2024 సంవత్సరంలోనే కొన్ని నెలల వ్యవధిలో వేగం పుంజుకుని లక్ష కాపీలు అమ్ముడై సంచలనం సృష్టించింది. ఈ నవల ఇదే వేగాన్ని 2025లోనూ కొనసాగిస్తూ లక్షా డెబ్భై అయిదువేల కాపీలు అమ్ముడైంది. పైగా పుస్తకాలు పట్టుకోరన్న అభిప్రాయం ఉన్న యువతలోకి ఈ నవల చొచ్చుకుపోవడం చాలామంది సాహిత్యపరులకు ఆశ్చర్యకరంగా తోచింది. ఇన్‌స్టాగ్రామ్‌లో ఈ నవల చదువుతున్నట్టు వీడియోలు చేయటం, చదివి రివ్యూలు పోస్ట్ చేయడం ఒక ట్రెండ్‌గా మారింది.

## కవి పండిత బాలకుడు

తెలుగులో రాసేవాళ్ళతో, చదివే వాళ్ళతో సంభాషణ కోసం ఉవ్విళ్ళూరేవారు వేలూరి వెంకటేశ్వ రరావు గారు. అలా కవులు కూచుని హస్కు కొట్టుకోడాన్ని ఆయన అనేవారు. 1992లో ఒక వేసంగి. అట్లాంటాలోన.. తెలుగు లో రాసేవాళ్ళతో, చదివేవాళ్ళతో సంభాషణ కోసం ఉవ్విళ్ళూరేవారు వేలూరి వెంకటేశ్వరరావు గారు. అలా కవులు కూచుని హస్కు కొట్టుకోడాన్ని ఆయన ్వ-వ అనేవారు. 1992లో ఒక వేసంగి. అట్లాంటాలోన పెమ్మరాజు వేణు గోపాలరావుగారు ఇంట్లో ఒక్కళ్ళే ఉన్నారు. నన్ను "ఏంవండీ రండి... వేలూర్ని కేకేస్తాను! రండి!!" అని పిలిచేరు. వాళ్ళిద్దరూ అలా కేకేస్తే నేను లొట్టలేసుకుంటూ చాల దూరం డ్రైవ్ చేసుకుని వెళ్ళేను. కెరొలీనా, జార్జియా పీచ్ పళ్ళ దుకాణాలు, +ఖంశీశ్రీఱఅవ 1వి అనే హోర్డింగ్‌లు దాటుకుంటూ. వేణుగోపాలరావు గారింట్లో పెరడు, నడవాలు బొమ్మరిళ్ళలా కళాత్మ కంగా తీర్చిదిద్దుకున్నారు. ఆయన అప్పట్లో కవులందరివీ ఒక్కో కవిత తీసుకుని సంకలనంగా వేసేరు-- మచ్చు తునకలు అని కాబోలు. ఆ పుస్తకం బల్ల మీద పెట్టుకుని వేలూరి గారు భోజనాల బల్ల మీద సిద్ధంగా కూర్చున్నారు. ఆయన సైన్సదీ చాల చదువుకున్నారు, కాని ఆయనకి నిజంగా ఇష్టమైన శాస్త్రం సామాన్య శాస్త్రం కాదు, సాహిత్య శాస్త్రం. అరవైలనాటి ఆంధ్ర యూనివర్సిటీ, అబ్బూరి, తిలక్, శ్రీశ్రీ ఇవన్నీ ఆపకుండా మాట్లాడుతూనే ఉన్నారు. ఆ రోజు భోంచేస్తూ "అన్నం తినేటప్పుడు ఏ సమయంలో 'ఇంక చాలు!' అనుకుని లేవాలో అది... అది చాల కష్టం!" అని చెప్పేరు. ఆయనకి నిజంగా ఇష్టమైన భోజనం, 'ఇంక చాలు!' అని ఎలా ఎప్పుడనుకోవాలో తెలీకుండా భోంచేసే విందు సాహిత్యం. అంటే కాయితాల మీద పేజీల్లో, ఒకర్నొకరు కేకేసుకునీ, ్వ-వలలోనూ ఆబగా జుర్రుకునేది. అప్పటికింకా ఇంటర్నెట్, వెబ్ అని ఏంవీ లేవు. ఇంట్లో వేణుగోపాలరావుగారు ఒక్కరే ఉన్నారు. చెస్ లాంటి ఆటలు ఆడేవాళ్ళు, పేకాడేవాళ్ళు, చిన్నపిల్లలూ ఇంటికెవరొచ్చినా "రా! ఒకెత్తు వేద్దాం?!" అని సతాయిస్తారు కదా. వేలూరి వ్యవహారం అంతా అలాగే ఉండేది "రండి! కవిత్వం గురించీ, రైటర్స్ గురించీ మాట్లాడుకుందాం!" అని కవ్విస్తున్నట్టు, కాలు దువ్వుతున్నట్టూ. కవి తిలక్ గురించి చాలా చెప్పేరు. తిలక్ అంటే పారవశ్యంలా ఉండేది నాకు. అవన్నీ అడిగడిగి, నోరెళ్ళబెట్టుకుని విన్నాను. ఆయన ఎవర్నీ ఊరకే ఉండనిచ్చేవారు కాదు. సంభాషణ ఏ మాత్రం ఆగినా "ఊఁ ఇంకేంటండీ చెప్పండి..?" అని చర్చని ఎగసనదోసేవారు. అది వివాదం అయితే ఆయనకి మరింత ప్రీతి. పేరుమోసినవాళ్ళు, రకరకాల బులుపులు, ప్రలోభాలున్న మనుషుల్ని గురించి నిక్కచ్చిగా ఎత్తిపొడుస్తూ నవ్వించేవారు. అలాగే ఆయన గౌరవించే మనుషులు, వాళ్ళ వ్యాసంగాల గురించి విశేషంగా పొగుడుతూ చెప్పేవారు. సంభాషణ అంటే వాదం, ప్రతివాదమున్నూ. అటుంచి ఆయన ఒక బాణం వేస్తే, ఇట్నుంచి మనం ఒక ప్రతిబాణం వెయ్యాలి. చర్చ ఇలా "రగడ రగడ రగడం! కానీరా జగడ జగడ జగడం!!" లాగ రంజుగా రాజుకోవాలి. కాఫీలవీ రప్పిస్తూ, పదిమందిమీ నవ్వు మొహాలు పెట్టుకుని వింటూ, అంటూ తింటూ వినోదిస్తూ, సాహితీ ప్రపంచపు మనుషులు, పుస్తకాల నిజాల నిగ్గుతేల్చటం ఇది ఆయనకి ప్రియమైన విందు భోజనం. సైంటిస్ట్, మార్క్సిస్ట్, ఎన్నారై సాహితీ దిగ్గజం ఇలాంటి గుర్తింపులు ఎన్నున్నా ఆయన మౌలికంగా ఇలా అమర్త్య సేన్ గారు చెప్పినలాంటి ఫక్తు రసవాది, ఇంకా ప్రతివాది భయంకరుడు - **Argumentative Indian.** ఆ తరవాత 1998లోనేమో, టెక్సస్ లోనో ఎక్కడో తెలుగు సభల్లో ఆయనతో, నారాయణరావు గారితో కలిసి నడుస్తూ భోజనాల కోసం వెతుక్కున్నామని గుర్తొస్తోంది. ఆయనలో సాహిత్య కాంక్ష ఇంత ప్రబలంగా ఎందుకు వేళ్ళూనుకుందో అర్థం చేసుకోవాలంటే ఆయనకు చిన్నతాతగారైన వేలూరి శివరామ శాస్త్రి గారి చరిత్రని, ఆయన కుటుంబ నేపథ్యాన్నీ చదువుకుంటే బోధపడుతుందేమో. శివరామ శాస్త్రి గారు గొప్ప కవి, మహా పండితుడు. కవులకీ కవులకీ వాగ్యుద్ధాలు జరిగే సత్తెకాలపు రోజుల్లో ఆయన తమ గురువులు తిరుపతి వేంకట కవుల తరపున ఎగస్పార్టీ (కొప్పరపు) కవుల మీద 'బస్తీ మే సవాల్!' లాంటి కవిత్వ బాణాలు ప్రయోగించి రంగ ప్రవేశం చేసేరనీ, విస్తృతంగా శతావధానాలు చేసేరనీ చరిత్ర. వస్తుతః సాధువు, పరమ కారుణ్య మూర్తి అయిన శివరామశాస్త్రి గారినే రెచ్చగొట్టగలిగిన ఇలాంటి రసకందాయమైన సాహిత్య వాతావరణం, కుటుంబ నేపథ్యాల ప్రభావం ఒకవైపు, ఈ పాత వాగ్వైభవాల వాసనల్ని, పద్ధతుల్నీ చాదస్తమని గ్రహించుకుని, తమ సాంస్కృతిక వారసత్వం సమస్తాన్నీ 'బ్రాహ్మినిజం' అని తిరస్కరించి, అవమానిస్తూ వచ్చిన కొత్త కాలపు శాస్త్రీయ దృక్పథం, సామ్యవాదం, ఆధునిక విద్యల ప్రభావం ఇంకొకవైపు వేంకటేశ్వర రావు గారిని చెరొకవైపూ లాగుతూ ప్రభావితం చేసి ఉంటాయి. ఈ పెనుగులాటలో మార్క్స్ గెలిచాడు. వ్యక్తిత్వం అంటే మనం పెరిగి పెద్దయ్యేక కావల్సినవి నాలుగూ ఎంచుకొని బాహ్యంగా ప్రకటించుకోగలిగినది మాత్రమే కాదు. బాల్యం నుండి మనకంటూ ఏ వ్యక్తిత్వమూ ఇంకా ఏర్పడని రోజుల్లో మన అనుభవాలు, విన్నవి చూసినవీ అనుభవించినవీ ఇవన్నీ మన వ్యక్తిత్వాల్ని, ప్రవర్తననూ విశేషంగా, తప్పనిసరిగా ప్రభావితం చేస్తాయి. కృష్ణ కర్ణామృతం లోని శ్లోకం ఒకటి. యశోద చిన్ని కృష్ణుణ్ణి జోకొడుతూ రామకథ చెప్తుంది: "రామో నామ బభూవ, హుం, తదబలా సీతేతి, హుం" అని మొదలౌతుంది. ఆ కథ వింటూ ఊ కొడుతూ నిద్రపోతున్న వాడల్లా కృష్ణుడు-- సీతాపహరణం, రావణుడి ప్రసక్తి వచ్చే సరికి ఉలిక్కిపడి దిగ్గున లేచి 'లక్ష్మణా! నా విల్లెక్కడ? ఏదీ, ఏదీ తే?!' అని లేస్తాడు. లీలాశుకుడు నాలుగే పాదాల్లో ఇంత కథనూ చిత్రించిన పద్ధతి చాల మనోహరంగా ఉంటుంది. ఈ శ్లోకమంటే వేలూరి చెవి కోసుకునేవారు, ఇష్టంగా వర్ణించేవారు. 2010లో అనుకుంటాను. అట్లాంటాలో వాళ్ళింటికెళ్ళేను. ఏమీ మాట్లాడలేననీ పాట పాడతానని అనంటే సరే పాడండి అన్నారు. ప్రయాగ రంగదాసు కృతి రామ రామయనరాదా అనుంది, అది పాడేను. నవ్వుకుని ఉంటారు, 'ఇలా దేవుడి పాటలా పాడుకుంటున్నాడు!' అని. నాతో ఏమీ అనలేదు. తను పెంచుకుంటున్న మిరప మొక్కల్ని చూపించేరు. ఆయన, శాంతి గారు నేను వెళ్తుంటే మళ్ళీ రావాలి నాల్రోజులుండాలి అని పదే పదే చెప్పేరు.

# సమరీతిలో లేని ఇచ్చిపుచ్చుకోవడాలు!



అమెరికా, భారత్‌ల మధ్య వాణిజ్య చర్చలు ఎట్టకేలకు ఒక కొలిక్కి వచ్చాయి. ఉభయ దేశాల ప్రభుత్వాలు 2026 ఫిబ్రవరి 6న ఒక సంయుక్త ప్రకటన జారీ చేశాయి. 'అది ఏమిటి?'. ఇది ఆ సంయుక్త ప్రకటనకు యోగ్యమైన ప్రశ్న. ఆ సంయుక్త ప్రకటన అంతులేని ఊహాగానాలను పురిగొల్పింది. దానిపై అనేక సందేహాలు వ్యక్తమవుతున్నాయి. భారత ప్రభుత్వం వాణిజ్య ఒప్పందం వివరాలను విపులంగా వెల్లడించకపోవడం వల్ల ఆ అనుమానాలు పెరిగాయేగానీ తొలగిపోలేదు, తగ్గలేదు. ఉభయ దేశాల మధ్య వాణిజ్య ఒప్పందం ఎలా ఉండాలనే విషయాన్ని ప్రభావదాయకంగా నిర్ణయించిందీ, నిర్దేశించిందీ అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ అన్నది నిరాకరించలేని వాస్తవం. కనుక ఆ సంయుక్త ప్రకటనలోని అంశాలు అమెరికాకు ఆందోళన కలిగించక పోవచ్చు గానీ భారత్‌కు తప్పకుండా కలవరం కలిగిస్తున్నాయి. ఉభయ దేశాల మధ్య వాణిజ్య చర్చలలో పాల్గొన్న భారత్ ప్రతినిధులు గత ఏడాది తాము అమెరికాతో ఒక ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం కుదుర్చుకునే విషయమై సంప్రదింపులు జరుపుతున్నామని పదే పదే ప్రకటించారు. సమీప భవిష్యత్తులోనే అమెరికాతో ఒక ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం కుదరనున్నదని భారత వాణిజ్య మంత్రి స్వయంగా అనేక మార్లు చెప్పారు. 2025 సంవత్సరాంతంలోగానే ఇండో--అమెరికా ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం తప్పక ఖరారు అవుతుందని కూడా ఆయన ప్రకటించారు. తీరా కొద్దిరోజుల క్రితం సంయుక్త ప్రకటన ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం కాదు. అది ఒక మధ్యంతర ఒప్పందం కూడా కాదు; అది ఒక మధ్యంతర ఒప్పందానికి ఒక చట్రం మాత్రమే. కొండను తవ్వి ఎలుకను పట్టుకున్నాం సుమా! సంయుక్త ప్రకటన జారీ అయిన తరువాత అమెరికా --భారత్ వాణిజ్య ఒప్పందం పరస్పర ప్రయోజనకరమని ఇరు పక్షాలూ ప్రకటించాయి. ఈ వాదన పాఠకుని ఇంగితాన్ని అవమానపరచడమే. సంయుక్త ప్రకటనను పైపైన పరిశీలించినా సదరు ఒప్పందం పరస్పర ప్రయోజనాల ప్రాతిపదికన లేనే లేదని స్పష్టమవుతుంది. ఇప్పుడు ఆ సంయుక్త ప్రకటనను నిశితంగా చూద్దాం: అమెరికా పారిశ్రామిక సరుకులు, ఆహార, వ్యవసాయ ఉత్పత్తులలో చాలా వాటిపై భారత్ సుంకాలను పూర్తిగా తొలగిస్తుంది లేదా గణనీయంగా తగ్గిస్తుంది. ఇందుకు అనుగుణంగా భారత్ ఎగుమతులపై విధించే సుంకాలను అమెరికా (2025 ఏప్రిల్ 2న విధించిన 25 శాతం నుంచి) 18 శాతానికి తగ్గిస్తుంది. జౌళి ఉత్పత్తులు, వస్త్రోత్పత్తులు, చర్మ ఉత్పత్తులు, పాదరక్షలు, ప్లాస్టిక్స్, రబ్బర్, సేంద్రియ రసాయనాలు, గృహాలంకరణ సామగ్రి, చేతి వృత్తుల ఉత్పత్తులు, నిర్దిష్ట యంత్రాలు మొదలైన భారతీయ సరుకులపై అమెరికా సుంకాలు 18 శాతానికి తగ్గనున్నాయి. మధ్యంతర ఒప్పందాన్ని విజయవంతంగా అమలుపరచిన తరువాత జెనరిక్ ఫార్మాస్యూటికల్స్, ముత్యాలు, వజ్రాలు, విమానాల విడిభాగాలు మొదలైన వాటిపై సుంకాలను అమెరికా తొలగిస్తుంది. భారత్ సుంకాలు పూర్తిగా తొలగించవలసి ఉండగా అమెరికా 18 శాతం సుంకాలు విధిస్తుంది-- ఇందులో సుంకాలు పరస్పర ప్రయోజనకరంగా ఉండేందుకు దోహదం చేసేది ఏమైనా ఉన్నదా?! అమెరికా వైద్య పరికరాల వాణిజ్యంలోను, అమెరికా ఐసీటీ సరుకుల విషయంలో పరిమితులతో కూడిన లైసెన్సింగ్ విధానం రద్దు చేసేందుకు సుదీర్ఘకాలంగా ఉన్న అవరోధాలను తొలగించేందుకు భారత్ అంగీకరించింది. అమెరికా ఆహార, వ్యవసాయోత్పత్తుల ఎగుమతులపై సుంకాలేతర అవరోధాలను తొలగించేందుకు కూడా భారత్ అంగీకరించింది. అయితే ఇందుకు అనుగుణంగా నిర్ణయాలు తీసుకోవల్సిన బాధ్యత అమెరికాకు లేదు. సుంకాలేతర అవరోధాలను తొలగించడం భారత్ తప్పనిసరి బాధ్యత కాగా అటువంటి బాధ్యత అమెరికాకు లేదు! ఇది ఎలా పరస్పర ప్రయోజనానికి తోడ్పడుతుంది?; రాబోయే అయిదు సంవత్సరాలలో భారత్ 500 బిలియన్ డాలర్ల విలువైన అమెరికా ఇంధన ఉత్పత్తులు, విమానాలు, విమాన విడిభాగాలు, విలువైన లోహాలు, టెక్నాలజీ ఉత్పత్తులు, కోకింగ్ కోల్ (ఉక్కు తయారీలో ఉపయోగించే బొగ్గు)ను కొనుగోలు చేస్తుంది. గ్రాఫిక్స్ ప్రాసెసింగ్ యూనిట్లు, డేటా సెంటర్స్‌లో ఉపయోగించే ఇతర ఉపకరణాలు మొదలైన టెక్నాలజీ ఉత్పత్తుల వాణిజ్యాన్ని ఉభయ దేశాలు గణనీయంగా పెంపొందించుకున్నాయి. ప్రస్తావిత సరుకులు అన్నీ అమెరికా ఎగుమతులేకానీ, అమెరికా కొనదలుచుకున్న భారత్ ఉత్పత్తులు కావు. ఇటువంటి ఏకపక్ష వాణిజ్యం పరస్పర లబ్ధినిస్తుందా? సంయుక్త ప్రకటనతో పాటు జారీ చేసిన ఒక ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌లో భారత్ చేపట్టనున్న 'ప్రధాన చర్యల' గురించి అమెరికా అధ్యక్షుడు ప్రస్తావించారు. రష్యా నుంచి చమురు ప్రత్యక్ష, పరోక్ష కొనుగోళ్లను నిలిపివేసేందుకు, అమెరికా ఇంధన ఉత్పత్తుల కొనుగోళ్లకు, అమెరికాతో మధ్యంతర ఒప్పంద చట్రాన్ని రక్షణ రంగంలో సహకారానికి కూడా విస్తరింపజేసేందుకు భారత్ కట్టుబడి ఉన్నది. ఈ కారణంగా 2025 ఆగస్టు 6న భారత్ తనపై విధించిన 25శాతం అదనపు సుంకాన్ని ఉపసంహరించుకునేందుకు అమెరికా అధ్యక్షుడు నిర్ణయం తీసుకున్నారు. మూడు కీలక అంశాలలో భారత్ నుంచి హామీ పొంది, అందుకు ప్రత్యుపకారంగా అమెరికా ఎటువంటి సానుకూల నిర్ణయాలు తీసుకోపోవడం పరస్పర ప్రయోజనకర సూత్రానికి అనుగుణంగా ఉన్నదా? రష్యా నుంచి చమురు ప్రత్యక్ష లేదా పరోక్ష కొనుగోలును భారత్ పునఃప్రారంభిస్తే భారతీయ సరుకులపై 25శాతం దండనాత్మక సుంకం విధింపుతో సహా అదనపు కఠిన చర్యలు చేపట్టే విషయాన్ని అమెరికా ప్రభుత్వం పరిగణనలోకి తీసుకుంటుంది: ఇది బెదిరింపు కాదా? 2026 ఫిబ్రవరి 6న ఉభయదేశాలు అంగీకరించిన వాణిజ్య ఒప్పందం రష్యా చమురు అనే నిర్దిష్ట అంశంపై ఆధారపడి ఉన్నది. భారత్ ఎట్టి పరిస్థితులలోను రష్యా నుంచి చమురు కొనుగోలు చేయకూడదు. అని అమెరికా నిర్దేశించింది. దాన్ని భారత్ అంగీకరించింది. అమెరికా బెదిరింపు, భారత్ విధేయత మధ్య పరస్పర ప్రయోజనాలకు తోడ్పడేది ఏమైనా ఉన్నదా? 2025 ఏప్రిల్ 2న భారతీయ సరుకులపై అమెరికా సుంకాలు 3శాతంగా మాత్రమే ఉన్నాయి. భారత్‌కు ద్వైపాక్షిక వాణిజ్య మిగులు సమకూరుతున్నందున డోనాల్డ్ ట్రంప్ తన ఎమర్జెన్సీ అధికారాలను ఉపయోగించి భారత్ ఎగుమతులపై సుంకాలను 25శాతానికి పెంచారు. ఇప్పుడు వాటిని 18శాతానికి తగ్గించారు. ట్రంప్ రెండోసారి అధికారంలోకి వచ్చిన తరువాత భారత్ సహా వివిధ దేశాలపై విధించిన ప్రతీకార సుంకాల చట్టబద్ధత అంశం ఇప్పుడు అమెరికా సుప్రీంకోర్టు విచారణలో ఉన్నది. సుంకాల పెంపుదల రాజ్యాంగ విరుద్ధమని అమెరికా సుప్రీంకోర్టు తీర్పు ఇస్తే భారత్‌కు ఎనలేని మేలు జరుగుతుంది. సుంకాల విషయంలో పూర్వ స్థితిని ఉభయ దేశాలు పునరుద్ధరించవలసి ఉంటుంది. భారత్‌కు ఎటువంటి ప్రయోజనకర రాయితీలు ఇవ్వకుండానే అమెరికా మన నుంచి అనేక రాయితీలను సాధించుకున్నది. ఇదేమి ఇచ్చి పుచ్చుకోవడం? ఆదాన ప్రదానాలు అసమ రీతిలో ఉండడం న్యాయబద్ధమేనా? ఉక్కు, అల్యూమినియంలపై సుంకాలు 50శాతం నిలిచిపోతాయి, ఆటోమొబైల్స్ విడిభాగాలపై సుంకాలు 25శాతంగా ఉండిపోతాయి. అయితే అమెరికా పారిశ్రామిక వస్తువులు, వ్యవసాయ ఉత్పత్తులు, ఎర్ర జొన్నలు, సోయాబీన్ ఆయిల్, వైన్స్, ఇంకా ఆటోమొబైల్స్, ఎర్ర జొన్నలు, హై--ఎండ్ మోటార్ సైకిల్స్ మొదలైన వాటిపై ఆ దేశం బాగా ప్రయోజనకరమైన రాయితీలను ఇస్తుందని అంతర్జాతీయ వాణిజ్య వ్యవహారాల నిపుణుడు అజయ్ శ్రీవాస్తవ ఎత్తి చూపడం గమనార్హం. రాబోయే అయిదేళ్ల కాలంలో భారత్ 500 బిలియన్ డాలర్లు వెచ్చించి అమెరికా నుంచి కొనుగోలు చేసేది ఏమిటి? ఇదొక పెద్ద ప్రశ్న. అంతేకాదు, చిక్కు ప్రశ్న కూడా, సందేహం లేదు. ఈ 500 బిలియన్ డాలర్ల కొనుగోళ్లతో ప్రస్తుతం అమెరికాతో భారత్‌కు సమకూరుతున్న స్వల్ప వాణిజ్య మిగులు సైతం హరించుకుపోగలదు. భారత ఆర్థిక వ్యవస్థ అభివృద్ధికి ఆసరా అయ్యే అమెరికన్ సరుకులు తక్కువే కనుక అమెరికా నుంచి మనం పెద్ద ఎత్తున విమానాలు, సైనిక సామగ్రి, అమెరికా చమురు మొదలైనవాటిని హైయర్ ల్యాండెడ్ కాస్ట్ (ఒక వస్తువు తయారైన ప్రదేశం నుంచి మీ వినియోగానికి వచ్చే దాకా అయ్యే మొత్తం ఖర్చు ఎక్కువగా ఉండడం. ఈ కారణంగా ఆ వస్తువు ధర సాధారణంగా అత్యధికంగా ఉంటుంది)తో కొనుగోలు చేయడం మనకు అనివార్యమవుతుంది. కొన్న తరువాత వాటిని ఏమి చేయాలో ఎవరైనా చెప్పగలరా?!

## ఫిట్‌గా ఉండేందుకు ఎలాంటి డైట్ ఫాలో కావాలంటే.?



ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా, ఫిట్‌గా కనిపించాలని కోరుకుంటున్నారు. కానీ డైట్ విషయంలో సరైన శ్రద్ధ చూపరు. ఫిట్‌గా ఉండటం అంటే తక్కువ తినడం మాత్రమే కాదు, సరైన పోషకాలు ఉన్న ఆహారాన్ని సరైన పరిమాణంలో తీసుకోవాలి. మంచి నిద్ర, రోజూ వ్యాయామం తప్పనిసరి అంటున్నారు వైద్య నిపుణులు. ఫిట్‌గా ఉండాలంటే.. పాలు, అరటిపండు, ఖర్జూరాలు, పండ్లు, ఓట్స్ వంటి ఆహారాలు తీసుకోవచ్చని నిపుణులు సూచిస్తున్నారు.

**1. కూరగాయలు, పండ్లు:**

రోజూ కనీసం రెండు రకాల పండ్లు, ఆకుకూరలు మీ ఆహారంలో ఉండేలా చూసుకోండి. వీటిలో ఉండే ఫైబర్(పీచు) జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది.

**2. నీరు:**

శరీరం ఫిట్‌గా ఉండాలంటే ప్రతిరోజూ కనీసం 3 నుంచి 4 లీటర్ల నీరు తాగాలి. నీరు శరీరాన్ని హైడ్రేటెడ్‌గా ఉంచి, కండరాల పనితీరును పెంచి, అలసటను తగ్గించి, విష పదార్థాలను బయటకు పంపుతుంది.

**3. జంక్ ఫుడ్‌కు దూరం:**

ప్రస్తుతం బిజీ లైఫ్‌లో చాలా మంది ఇన్‌స్టంట్ ఫుడ్‌పై ఆధారపడుతున్నారు. జంక్ ఫుడ్ అంటే పిజ్జా, బర్గర్లు, సమోసాలు, ఫ్రైడ్ రైస్, మంచూరియా, నూడుల్స్ వంటి నూనెలో వేయించిన పదార్థాలు వంటి వాటికి దూరంగా ఉండాలి. ఇంకా.. స్వీట్లు, కూల్ డ్రింక్స్, ప్యాక్ చేసిన ఐటమ్స్(చిప్స్), ఇతర పానీయాలు తాగడం వల్ల అనారోగ్య సమస్యలు వస్తుంటాయి. ఫిట్‌గా ఉండలేరు.

**4. తినే పద్ధతి:**

ఉదయం వ్యాయామం చేసిన తర్వాత అల్పాహారం తీసుకోవాలి. ఈ విషయంలో నిర్లక్ష్యం చేయొద్దు. ఇది రోజంతా మీకు శక్తినిస్తుంది. రాత్రి పడుకోవడానికి 2-3 గంటల ముందే భోజనం చేయాలి. రాత్రి పూట తేలికపాటి ఆహారం తీసుకుంటే చాలా మంచిది. రోజుకు ఒకేసారి ఎక్కువగా తినకుండా.. కనీసం 5-6 సార్లు తక్కువ మోతాదులో తినడం వల్ల మెటబాలిజం పెరుగుతుంది.

**5. కొబ్బరి నీళ్లు, మజ్జిగ:**

కూల్ డ్రింక్స్, షుగర్ ఉన్న జ్యూస్‌లకు బదులుగా కొబ్బరి నీళ్లు తాగితే మంచిది. ఇందులో ఎలక్ట్రోలైట్స్ ఎక్కువగా ఉంటాయి. జీర్ణక్రియకు, చలువ చేయడానికి మజ్జిగ ఎంతో మంచిది. మెటబాలిజంను పెంచి కొవ్వు కరగడానికి గ్రీన్ టీ ఎంతగానో సాయపడుతుంది.

## 'విద్యా హక్కు' ఇకనైనా అమలవుతుందా?




'విద్యా హక్కు' ఇకనైనా సుప్రీంకోర్టు ఇటీవల ఒక చరిత్రాత్మక తీర్పు ఇచ్చింది. 'ఒక ఆటో డ్రైవర్ లేదా వీధి వ్యాపారి బిడ్డ, ధనవంతుల బిడ్డతో కలిసి పాఠశాలలో ఒకే బెంచీపై కూర్చోవడం అనేది సహజ మైన, నిర్మాణాత్మకమైన ప్రక్రియగా మారాలి. ఇది కేవలం ఒక సంక్షేమ పథకం కాదు. ఆర్టికల్ 21ఏ, 39(ఎఫ్) కింద దేశం చిన్నారులకు ఇచ్చిన హక్కు' అని కోర్టు పేర్కొంది. కులం, తరగతి లేదా ఆర్థిక స్థితిగతుల ఆధారంగా ఉండే 'అనుమానాస్పద గుర్తింపులను' పక్కన పెట్టి, విద్యార్థులు ఒకరితో ఒకరు మమేకంగా ఉండటానికి సెక్షన్ 12 దోహదపడుతుందని ధర్మాసనం వివరించింది. ప్రైవేట్, అన్‌ఎయిడెడ్ పాఠశాలలు ఒకటవ తరగతిలో కనీసం 25శాతం సీట్లు ఉచిత విద్య కోసం సామాజికంగా వెనుకబడిన వర్గాల పిల్లలకు తప్పనిసరిగా కేటాయించాలి. విద్యాహక్కు చట్టం అమలుచేయని రాష్ట్రాలు, ముఖ్యంగా తెలంగాణ, ఈ తీర్పును గంభీర హెచ్చరికగా తీసుకుని తక్షణ చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉంది. యూపీఏ ప్రభుత్వ హయాంలో వచ్చిన ముఖ్యమైన చట్టాల్లో విద్యా హక్కు చట్టం ఒకటి. ఇది అమలులోకి వచ్చి పదిహేనేళ్లు గడిచినా, తెలంగాణలో ఆ చట్టం అమలుకు గత ప్రభుత్వాలు ఏమీ చేయలేదు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఈ చట్టం ఊసే ఎత్తకపోవడం విచారకరం. ఏడాదికేడాది ప్రభుత్వాలు తమ చట్టబద్ధ బాధ్యత నుంచి తప్పుకుంటున్నాయని ప్రభుత్వ గణాంకాలే చెబుతున్నాయి. యూడీఐఎస్ఈ 2024--25 గణాంకాల ప్రకారం, తెలంగాణలో 1 నుంచి 10 తరగతుల వరకు చదువుతున్న పిల్లల సంఖ్య సుమారు 62 లక్షలు. దాదాపు 59.5 శాతం మంది పిల్లలు ప్రైవేటులో చదువుతున్నారు. తెలంగాణ ఏర్పడ్డాక ప్రైవేటు బడుల్లో 30 లక్షల మంది విద్యార్థులు ఉంటే, ఇప్పుడది దాదాపు 37 లక్షలకు చేరింది. మరి రాష్ట్ర ప్రభుత్వం పదే పదే ప్రకటించే విప్లవాత్మక మార్పులు ఎప్పుడు వస్తాయో అర్థం కావడం లేదు. ఇదే విద్యా సంవత్సరంలో 1 నుంచి 5 తరగతులలో మొత్తం 30.48 లక్షల విద్యార్థులు నమోదు అయితే, అందులో 20.66 లక్షల విద్యార్థులు ప్రైవేటు బడుల్లో చేరారు. ఒకటవ తరగతిలో 6.62 లక్షల మంది చేరితే, 4.79 లక్షల విద్యార్థులు (72.4 శాతం) ప్రైవేటు బడుల్లో చేరారు. ప్రభుత్వ పాఠశాలలపై తల్లిదండ్రుల విశ్వాసం ఎంతగా క్షీణించిందో ఈ గణాంకాలే సాక్ష్యం. దేశం మొత్తంలో 7,993 పాఠశాలల్లో జీరో ఎన్‌రోల్‌మెంట్ ఉంటే మన రాష్ట్రంలోనే 2,245 (28శాతం) జీరో ఎన్‌రోల్‌మెంట్ పాఠశాలలు ఉన్నాయి. గ్రామాల్లో బడుల నిర్వహణ, వసతులు లేని కారణంగా విద్యార్థులు ప్రైవేటు వైపు మొగ్గు చూపుతున్నారు. రాష్ట్రంలో 5,001 సింగిల్ టీచర్ పాఠశాలలు ఉన్నాయి. వీటిలో 68 వేల మంది విద్యార్థులు నమోదయ్యారు. అంటే నాణ్యమైన విద్యను ఆశించే తల్లిదండ్రులు ఈ పాఠశాలల మీద నమ్మకం కోల్పోతున్నారు. ఒకసారి పాఠశాల మూసుకుపోతే, ఆ గ్రామంలో ప్రభుత్వ విద్యను పునరుద్ధరించటం చాలా కష్టం. పరిపాలనా స్థాయిలో కూడా పరిస్థితి బలహీనంగానే ఉంది. 630 మండల విద్యాశాఖాధికారుల్లో కేవలం 14 మంది మాత్రమే పూర్తిస్థాయిలో పనిచేస్తున్నారు. కేవలం ముగ్గురు జిల్లా విద్యాధికారులే పూర్తి బాధ్యతలతో ఉన్నారు. దీని ప్రభావం పర్యవేక్షణ, నాణ్యత, బాధ్యత అన్నింటిపైనా పడుతోంది. విద్యకు కేటాయించే బడ్జెట్ విషయంలో తెలంగాణ దేశంలోనే అట్టడుగు స్థానంలో ఉంది. 2014--15లో 10.89శాతంగా ఉన్న విద్యా బడ్జెట్, 2024--25 నాటికి 7.5శాతానికి పడిపోయింది. ఇది కొఠారి కమిషన్ సూచించిన 20శాతం, జాతీయ సగటు 15శాతంతో పోలిస్తే చాలా తక్కువ. బడ్జెట్ తగ్గిన కొద్దీ, మౌలిక వసతులు, ఉపాధ్యాయ నియామకాలు, విద్యా నాణ్యత అన్నీ ప్రభావితమవుతున్నాయి.

ఎన్ఎస్ఎస్ 80వ సర్వే ప్రకారం, ఒక విద్యార్థిపై సగటు వార్షిక ఖర్చు రూ.50,000కు చేరుతోంది. తెలంగాణలో దాదాపు 37 లక్షల మంది పిల్లలు ప్రైవేట్ పాఠశాలల్లో చదువుతున్నారని భావిస్తే, తల్లిదండ్రులు ఏటా సుమారు రూ.18,500 కోట్లు ఖర్చు చేస్తున్నారు. ఇది పేద, మధ్యతరగతి కుటుంబాలపై తీవ్రమైన ఆర్థిక భారంగా మారింది. ఇక ఇంటర్ విద్యను కలిపితే ఈ ఖర్చు ఇంకా ఎక్కువగానే ఉంటుంది. కాంగ్రెస్ ప్రభుత్వం 105 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ప్రతిపాదన చేసింది. ఇవి కేవలం 2,68,800 విద్యార్థులకు మాత్రమే ఉపయోగపడతాయి. తెలంగాణలో ప్రజా విద్యను పునరుజ్జీవింప చేయాలంటే 2026--27 సంవత్సరానికి విద్యకు కనీసం 20శాతం బడ్జెట్ కేటాయించాలి. రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులు నమోదు అయిన పాఠశాలలను గుర్తించి సిబ్బంది కొరత లేకుండా వాటికి అన్ని వసతులు కల్పించాలి. విద్యా హక్కు చట్టాన్ని జిల్లాల వారీగా కఠినంగా అమలు చేయాలి. సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం సెక్షన్ 12(1)(౩)ను వెంటనే అమలుచేయాలి. ప్రైవేట్ పాఠశాలల ఫీజులను నియంత్రించాలి. బాలలందరికీ సమాన విద్య అందించాలంటే ఎక్కువ ప్రభుత్వ వనరులు, మెరుగైన ఉపాధ్యాయులపై అధిక శ్రద్ధ పెట్టాలి. సంక్షేమ పథకాలతో అసమానతలను అంతం చేయడం కష్టం. ప్రభుత్వ నిధులతో కూడిన సమాన, సార్వత్రిక విద్య మాత్రమే సమాజంలో కృత్రిమంగా సృష్టించబడిన సామాజిక అసమానతలను కూల్చివేస్తుంది. ప్రభుత్వం విద్యను నిర్లక్ష్యం చేసినప్పుడు లేదా ప్రైవేటీకరిం చినప్పుడు, అసమానతలు కొత్త రూపాల్లో ఏర్పడతాయి. సుప్రీంకోర్టు కూడా ఇదే విషయాన్ని తమ తీర్పులో పేర్కొన్నది. తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికైనా తక్షణ చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉంది.